www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

వర్షా న్ని సైతం లెక్కచేయని ప్రజాసేవ!



హైదరాబాద్ సంపుటి: 05 సంచిక: 277 శుక్రవారం 06-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు: 05 వెల : 5

వందేళ్ల విద్యా ప్రస్థానానికి

వేడుకల వేళ..

- **నవంబర్ 29న జీఎంపీహెచ్ఎస్ / జీహెచ్ఎస్ శాంతినగర్ పాఠశాల శతాబ్ది ఉత్సవాలు**
- **పూర్వ విద్యార్థులందరికీ ఆహ్వానం.. బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకునేందుకు అరుదైన అవకాశం!**

ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):

వందేళ్ల విద్యా ప్రస్థానానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మంలోని జీఎంపీహెచ్ఎస్ / జీహెచ్ఎస్ శాంతినగర్ పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబవుతోంది. 1927లో ప్రారంభమైన ఈ విద్యాలయం ఎందరో విద్యార్థుల జీవితాల్లో విద్యాజ్యోతులు వెలిగించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసింది. ఈ చారిత్రాత్మక విద్యాసంస్థ శతాబ్ది ఉత్సవాలను నవంబర్ 29, 2026న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ సంవత్సరాల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులందరినీ ఉత్సవాలకు మిగతా 4లో..





అన్నదాత కన్నీటిని ప్రభుత్వం తుడవాలి

ముసురు తుఫాన్‌తో రైతులకు అపార నష్టం

- **ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి.. నీట మునిగిన పంటలు.. తక్షణమే నష్టపరిహారం అందించాలి**
- **సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డిమాండ్**

సుజాతనగర్,నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):-

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముసురు తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన అన్నదాతకు ప్రకృతి కన్నీళ్లు మిగిల్చింది. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు ముసురు తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

రైతులు ఒక్కో ఎకరానికి సుమారు రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టి పంటలు సాగు మిగతా 2లో..

అక్రమ టపాసుల నిల్వలపై

టాస్క్‌ఫోర్స్ దాడులు

- **ఖమ్మంలో రూ.లక్ష విలువైన దీపావళి టపాసులు స్వాధీనం**
- **అనుమతులు లేకుండా నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు : టాస్క్‌ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ**



గిరిజన విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.

- **విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
- **విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్లు.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.



- **పట్టుదలతో చదివి.. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాలి.**
- **నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**

భద్రాద్రి న్యూస్ ఏటూర్ నాగారం

అభ్యర్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఏటూరునాగారం కేంద్రంలోని ఐటీడీఏ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల శిక్షణను మంత్రి పరిశీలించారు. అభ్యర్థులతో నేరుగా మాట్లాడి శిక్షణ, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో అభ్యర్థులు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లాకు మరిన్ని పోస్టులు కేటాయించాలని ముఖ్యమంత్రితో మాట్లాడామని, అదనపు పోస్టుల కోసం ప్రయత్నిస్తున్నామని మిగతా 5లో..

అన్నదాత కన్నీటిని ప్రభుత్వం తుడవాలి

మొదటిపేజీ తరువాయి



చేశారని, పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు వారి ఆశలను ఆవిరి చేశాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంట నీట మునిగి ధాన్యానికి మొలకలు వస్తుండగా, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు సైతం తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. సుజాతనగర్ మండలంలో రైతులు లక్షలాది రూపాయల మేర నష్ట పోయారని పేర్కొన్నారు.

గురువారం సుజాతనగర్ సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో మేయర్ మూడు గణేష్‌తో కలిసి సుజాతనగర్ పరిధిలోని నీట మునిగిన పంట పొలాలను ఎస్కే సాబీర్ పాషా పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు కష్టం దేశానికి అన్నం పెడుతుందని, అలాంటి అన్నదాత ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రైతులు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు నీటిపాలయ్యాయని, పంట చేతికి రాకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియని దుస్థితిలో రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి ఎకరాలో జరిగిన పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేయాలని, నీట మునిగిన పంటలను పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు పెట్టిన పెట్టుబడి, జరిగిన పంట నష్టాన్ని పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగిన నష్టపరిహారం ప్రకటించి రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

రైతు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడటమే నిజమైన ప్రజా సేవ. రైతుల కన్నీళ్లు తుడిచేందుకు, వారి హక్కుల సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని సాబీర్ పాషా స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ పార్టీ వారి పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడు గణేష్, సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీను, భూక్య దశ్రు, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ధర్మారావు, దండు నాగేశ్వరరావు భూక్య శ్రీను, ధర్మ సాయి ప్రతాప్ సింగ్ హరిబాబు శంకర్ సీపీఐ నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తుపాను దెబ్బకు అన్నదాత విలవిల!

- **పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలి**
- **రైతులను ఆదుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి: పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు**
- **పాత పాల్వంచలో క్షేత్రస్థాయిలో పర్యటన.. వర్షా నికి నేలవాలిన వరి, దెబ్బతిన్న పత్తి పంటల పరిశీలన**

పాల్వంచ, నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):

మురసు తుపాను ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, తక్షణమే ప్రభుత్వానికి నివేదిక పంపించాలని విజ్ఞప్తి చేశారు.

గురువారం పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కొత్వాల విస్తృతంగా పర్యటించారు. వర్షపు నీటిలో మునిగి, గింజలు రాలిపోయి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి రైతుల నుంచి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలుల కారణంగా పాల్వంచ మండలంతో పాటు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. పొట్ట దశలో ఉన్న వరి పైరు ఈదురుగాలుల ధాటికి నేలవాలి, వర్షపు నీటిలో మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట సైతం వర్షాలకు తడిసి నల్లబడటంతో పాటు బూజు పట్టి నాణ్యత దెబ్బతిన్నదని తెలిపారు.

పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అధికారులు ఎలాంటి జాప్యం చేయకుండా పంట నష్టం వివరాలను సేకరించి, అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. నరేష్, రైతులు సయ్యద్ వజీర్, వెంగళరావు, యాదయ్య, బేకరి శ్రీనివాసరావు, గుమ్మడివెల్లి సత్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





ఎంపీ వద్దిరాజుకు వివాహ ఆహ్వానం

- **రచన–అరుణ్ వివాహానికి హాజరుకావాలని శుభలేఖ అందజేత**

ఖమ్మం, నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):





బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ తాండ్ర వెంకటప్పారావు, తొట్టెంపూడి వీరభద్రరావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు హాజరుకావాలని కోరుతూ ఎంపీ వద్దిరాజుకు వివాహ శుభలేఖలను అందజేసి ఆహ్వానించారు. తొట్టెంపూడి వీరభద్రరావు-హరిత దంపతుల ఏకైక కుమార్తె రచన వివాహం, తాండ్ర వెంకటప్పారావు-పద్మ దంపతుల కనిష్ఠ కుమారుడు అరుణ్‌తో ఈ నెల 22వ తేదీ ఆదివారం రాత్రి 8:48 గంటలకు జరగనుంది. ఖమ్మం ఈనాడు కార్యాలయానికి సమీపంలోని ఎస్.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న ఈ వివాహ వేడుకకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని తాండ్ర వెంకటప్పారావు, తొట్టెంపూడి వీరభద్రరావు ఎంపీ వద్దిరాజును కోరారు.

గిరిజన విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.

- **విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
- **విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్లు.**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

భద్రాద్రి న్యూస్ ఏటూరు నాగారం



గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గిరిజన విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.

గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం తదితర అంశాలపై ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, మౌలిక సదుపాయాల నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్ల సేవలను మంత్రి ప్రారంభించి, ఆయా నంబర్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు.

గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలను 18004253369 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా +91 9493368361 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపి తెలియజేయవచ్చని మంత్రి తెలిపారు. సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, మంత్రి సూచనలకు అనుగుణంగా విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల బాధ్యతలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారులు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోగాని సాయిబాబు దశదినకర్మల్లో పాల్గొని నివాళులర్పించిన కొత్వాల దంపతులు

- **కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి**

పాల్వంచ, నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):



ఎన్ఎండీసీ రిటైర్డ్ ఉద్యోగి, పాత పాల్వంచ నివాసి లోగాని సాయిబాబు ఇటీవల మృతి చెందగా, ఆయన దశదినకర్మల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయిబాబు మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామమోహన్‌రావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, సీరపు సుగుణ, దంతెబోయిన నరేష్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, కొత్వాల సత్యనారాయణ, మహిపతి రామలింగం, నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, వై. వెంకటేశ్వరరావు (వై.వి.), రఫీ, షఫీ, బెల్లం కొండ వాసుదేవరావు, కొత్వాల ఉమామహేశ్వరరావు, పుల్లారావు, సీతక్క, శనగా రామచందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సాయిబాబు సోదరులు లోగాని రాంబాబు, లోగాని శ్రీనివాస్, లోగాని మురళి, కుటుంబ సభ్యులు, కుమార్తెలు, అల్లుళ్లు పాల్గొన్నారు.

ఖమ్మంలో శరత్ ఆర్థో, స్పైన్ కేర్ ఆస్పత్రి ప్రారంభం

- **ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్‌లో శరత్ ఆర్థో, స్పైన్ కేర్ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ ఎం. శరత్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఎంపీ వద్దిరాజును ఘనంగా సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రవిచంద్ర రిబ్బన్ కట్ చేసి ఆస్పత్రిని ప్రారంభించారు.

ఆస్పత్రిని ఏర్పాటు చేసిన డాక్టర్ శరత్, ఆయన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆస్పత్రి ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు, మన్ననలు పొందాలని ఎంపీ ఆకాంక్షించారు.





తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) నూతన కమిటీ ఎన్నిక..

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 05 (భద్రాద్రిన్యూస్):-



తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం సన్నాహక సమావేశం ఖమ్మం మున్నూరు కాపు హాస్టల్ నందు నగర అధ్యక్షులు రాపర్తి శరత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శెట్టి రంగారావు గోవింద్ శ్రీనివాసరావు, కోశాధికారిగా మాదంశెట్టి హనుమంతరావును ఎన్నుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు మేకల బిక్షమయ్య, మూలగొండ్ల శ్రీహరి,ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ రావు, కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, రాష్ట్ర నాయకులు కట్ల రంగారావు, భద్రాద్రి కొత్తగూడెం గ్రంధాలయం అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, ఏ ఎం సీ చైర్మన్ బండారు నరసింహారావు,సూరంశెట్టి కిషోర్,గాదె లక్ష్మీనారాయణ, పెద్దబోయిన శ్రీనివాసరావు, ఉంగరాల సుధాకర్, చెరుకూరి పూర్ణ, ఎర్రి నరసింహారావు, కటిక కిరణ్, తోట రామారావు, దుగ్గిదేవర నాగేశ్వరరావు, సముద్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ముఖ్య అతిథి కనకం జనార్దనరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి లలో ఖమ్మం జిల్లా కాపు సంఘం ఐక్యతకు మీరు, మేము కలిసి కృషి చేయుటకు తగు సలహా సూచనలు ఇచ్చినారు. రానున్న కాలంలో సంఘ సభ్యులు ప్రతి ఒక్కరు వారు ఏ కమిటీలలో ఉన్నా సంఘ సభ్యత్వం చేసి ట్రస్టు బోర్డు ద్వార ఎన్నిక జరగాలని సూచించారు.

నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు శెట్టి రంగారావు మాట్లాడుతూ ప్రతి గ్రామం ప్రతి మండలం నందు మున్నూరు కాపు కుల బంధువులను కలుపుకొని సంఘం సభ్యత్వంలు చేర్పించి విస్తృతంగా మన సంఘ సభ్యత్వమును బలోపేతం చేసుకోవాలని అందుకు కుల బంధువులందరూ సహకరించాలని కోరారు. ఒక్క రోజు టైంలోనే నేటి సన్నాహక సమావేశంకు ఇంతమంది కుల బంధువులు రావడం చాలా ఆనందంగా ఉన్నదని వారందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. రానున్న కాలంలో పేద విద్యార్థులకు, పేద కుటుంబాలకు అండగా ఉంటుందని రాజకీయాలకు అతీతంగా ఈ కమిటీ మున్నూరు కాపుల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందని ఖమ్మం నగరమే కాకుండా జిల్లా మొత్తం తిరిగి మిగతా కమిటీలు పూర్తి చేసుకుంటామని పాత తరం కుల పెద్దలు కీర్తి శేషులు మలిశెట్టి వరదయ్య, కనకం సత్యం, మేకల సంగయ్య, బొమ్మిశెట్టి నారాయణ, రాపర్తి రంగారావు మరియు నిమ్మల శంకరరావు ఆశయ సాధనలో అడుగులు వేస్తూ ఈ కమిటీ ముందుకు సాగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో భైరిశెట్టి శ్రీనివాసరావు, గంగశెట్టి శ్రీనివాస్, పెళ్లూరు విజయ్ కుమార్,సి హెచ్ విప్లవ కుమార్, పసుపులేటి ఉపేందర్, వెంకట్ నాయుడు, వెన్న పండు, నితిన్ పసుపులేటి నాగరాజు,వాసంశెట్టి సాయికృష్ణ, చెరుకూరి ఉష, బాసెట్టి శ్రావ్య, నిమ్మల సుకన్య తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీ సభ్యులను పరిచయం చేసి వారికి శాలువాలు కప్పి సన్మానం చేయడం జరిగింది

అక్రమ టపాసుల నిల్వలపై టాస్‌క్‌ఫోర్స్ దాడులు

- **ఖమ్మంలో రూ.లక్ష విలువైన దీపావళి టపాసులు స్వాధీనం**
- **అనుమతులు లేకుండా నిల్వ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు : టాస్‌క్‌ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ**

ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):-

దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా టపాసులను నిల్వ ఉంచి విక్రయిస్తున్న వారిపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ టాస్‌క్‌ఫోర్స్ పోలీసులు కొరడా ఝళిపించారు. ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ రోడ్డులో రంగచారి ఆస్పత్రి ఎదురుగా ఉన్న నల్లా బాలకృష్ణ దుకాణంపై టాస్‌క్‌ఫోర్స్ సీఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు రూ.లక్ష విలువైన దీపావళి టపాసులను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకున్న టపాసులను ఖమ్మం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

ఈ సందర్భంగా టాస్‌క్‌ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా టపాసులను నిల్వ ఉంచడం, విక్రయించడం చట్ట రీత్యా నేరమని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలందరూ దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని, అనుమతులు కలిగిన విక్రయ కేంద్రాల నుంచే టపాసులు కొనుగోలు చేయాలని సూచించారు. అక్రమ టపాసుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.



జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఖమ్మం క్రీడాకారులు ఎంపిక

- **ఈ నెల 14 నుండి 21 వరకు పంజాబ్‌లో జాతీయ ఛాంపియన్‌షిప్**
- **జ్వలిత్, సాహిల్ ఫజల్, హయాన్, సిరిలకు ఘనంగా అభినందనలు**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 5(భద్రాద్రిన్యూస్):-

పంజాబ్ రాష్ట్రం, ఫగ్వారా పట్టణంలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో ఈ నెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఖమ్మం పట్టణానికి చెందిన నలుగురు ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎంపికయ్యారు. పరిటాల జ్వలిత్, షేక్ సాహిల్ ఫజల్, రాయపూడి హయాన్ మరియు గద్దల సిరి ఈ ప్రతిష్టాత్మక పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటనున్నారని జిల్లా కోచ్ సాంబమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ సందర్భంగా కోచ్ సాంబమూర్తి మాట్లాడుతూ... "గత మూడు సంవత్సరాలుగా నిలకడైన ఆటతీరును కనబరుస్తూ జాతీయ స్థాయి పోటీల్లో విశేష అనుభవం గడించిన పరిటాల జ్వలిత్, గద్దల సిరి ఈ టోర్నమెంట్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. క్రీడాకారులు నిరంతర సాధనతో సాంకేతికంగా మరింత రాటుదేలారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల్లో మన జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకువస్తారన్న పూర్తి నమ్మకం నాకు ఉంది" అని పేర్కొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా యువజన క్రీడా శాఖాధికారి తుంబూరు సునీల్ కుమార్ రెడ్డి అభినందిస్తూ... "విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ విశేషంగా రాణించడం ఎంతో గర్వకారణం. పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాణించి, పతకాలు సాధించి ఖమ్మం జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాలి. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ఆకాంక్షించారు.

జిల్లా అధ్యక్షులు బాలసాని విజయ్ కుమార్ క్రీడాకారులను ప్రశంసిస్తూ... "ఖమ్మం జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమదైన ముద్ర వేయడం హర్షణీయం. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేసి జాతీయ ఛాంపియన్‌షిప్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి. వీరంతా విజయం సాధించి జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతున్నాను" అని అన్నారు.

అదేవిధంగా క్రీడాకారుల ఎంపిక పట్ల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్, గుర్రం నరేన్ తదితర ప్రముఖ వైద్యులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు మరియు క్రీడాభిమానులు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులకు శుభాభినందనలు తెలియజేశారు.



ఎంపీ వద్దిరాజుకు వివాహ ఆహ్వానం అందజేత

- **డాక్టర్ అన్విత వివాహానికి హాజరుకావాలని కోరిన కొండ శ్రీధర్ రావు**

ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):-

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను గురువారం ఖమ్మంలో కొండ శ్రీధర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమార్తె డాక్టర్ అన్విత వివాహానికి హాజరుకావాలని కోరుతూ ఎంపీ వద్దిరాజుకు వివాహ శుభలేఖను అందజేసి ఆహ్వానించారు. కొండ శ్రీధర్ రావు-కృష్ణవేణి దంపతుల కుమార్తె డాక్టర్ అన్విత వివాహం, నెల్లూరు సుంకు హజరతయ్య-భాగ్యలక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు డాక్టర్ సాయి మిథున్ హర్షతో ఈ నెల 22వ తేదీ ఆదివారం రాత్రి 8:54 గంటలకు జరగనుంది.

ఖమ్మం ఈనాడు బైపాస్‌లోని రఘునాథపాలెం రోడ్డులో ఉన్న జీఎస్ఎల్ కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్న ఈ వివాహ వేడుకకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కొండ శ్రీధర్ రావు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కోరారు.





బయో మెడికల్ వ్యర్థాల విశ్లేషణపై డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సర్వే

భద్రాద్రి న్యూస్, ఏటూర్ నాగారం



నవంబర్ 5 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో 3,4 తేదీల్లో రెండు రోజుల పాటు " ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్", హైదరాబాద్ సంస్థ వారు కళా శాలకు అప్పగించిన " బయో మెడికల్ వేస్ట్ గ్యాప్ అనాలసిస్ " (బయో మెడికల్ వ్యర్థాల విశ్లేషణ) మరియు హాస్పిటల్లోని సౌకర్యాల పై కళాశాల 20 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే సర్వేను చేపట్టారు. ఈ సర్వేలో భాగంగా ములుగు జిల్లాలోని వివిధ మండలాలలో గల 20 ప్రభుత్వ మరియు ప్రైవేటు హాస్పిటల్ లకు వెళ్లి హాస్పిటల్లోని వివిధ పరిస్థితులను పరి శీలించి సర్వేను పూర్తి చేసి సర్వే రిపోర్టులను ఆన్లైన్ లో సంబంధిత సంస్థకు అప్పగించడం జరిగింది. కాలేజీయేట్ ఎడ్యుకేషన్ మరియు మెడికల్ డిపా ర్ట్మెంట్ వారి ఆదేశాల ప్రకారం సర్వేను పూర్తిచేసిన విద్యార్థి వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య ప్రశంసించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ మా ట్లాడుతూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నప్పుడే వారికి సామాజిక పరమైన సమస్యల పై అవగాహన మరియు అనుభవం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, శ్రీకాంత్, రమేష్, సంపత్, శ్రీధర్, జీవ వేణి మరియు విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- **30 లీటర్ల గుడుంబా స్వాధీనం, 500 లీటర్ల జాగరీ వాష్ ధ్వంసం.**

భద్రాద్రి న్యూస్ వెంకటాపురం

గురువారం ఉదయం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్త గూడెం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో భాగంగా అక్రమంగా తయారు చేస్తున్న 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 500 లీటర్ల జాగరీ వాష్‌ను ధ్వంసం చేశారు గుడుంబా తయారీకి పాల్పడిన ముగ్గురు నిందితులపై కేసులు నమోదు చేశారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అక్రమంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా లేదా సరఫరా చేసినా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు
సరైన ధ్రువపత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లను అదుపులోకి తీసుకొని, వాటికి జరిమానాలు విధించి మరియు కౌన్సెలింగ్ నిర్వహించారు గ్రా మాల్లో అక్రమ కార్యకలాపాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు ఈ తనిఖీల్లో ఎస్ఐ తిరుపతి రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నాయి





అలుపెరుగని పోరాటయోధుడు నల్ల నర్సింహులు

- **వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యకులు చకిలం ఉపేందర్**

వరంగల్, నవంబరు 5(భద్రాద్రిన్యూస్):-



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో టైగర్ నల్లా నర్సింహులు అలుపెరుగని పోరాట యోధుడని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం వరంగల్ హనుమకొండ జిల్లా బార్ అసోసియే షన్ల అధ్వర్యంలో చకిలం ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన తెలంగాణ టైగర్ నల్లా నర్సిం హులు 33వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ తరం ప్రజలు వారి స్ఫూర్తిని పొంది ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పా ల్గొన్న మాజీ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్దన్ మాట్లాడుతూ నల్లా నర్సింహులు నిరంకుశ విస్నూరు దొరను, భూస్వామ్యుల ఆగడాలను ఎదిరించి ఎన్నో కేసులను ఎదుర్కొన్నారని, వారితో తనకు గల సహ చర్యాన్ని అనుభవాలను పంచుకున్నారు. తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీర వెంకట రత్నం మాట్లాడుతూ నల్లా నర్సింహులు జీవిత చరిత్ర చదివి ప్రేరణ పొందానని నల్ల నర్సింహులు తీవ్ర నిర్బంధం లో కూడా తను నమ్మిన ఆశయాలకోసం పోరాడారని, తెలంగాణ పేద రైతులకోసం ఉరికొయ్యలను కూడా ఎదిరించి పోరాడిన చరిత్ర వారిదని, యువతరం తెలంగాణ పోరాటయోధులను మరువరాదని అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియే షన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మా ట్లాడుతూ నల్లా నరసింహులు భూమికోసం, భుక్తికో సం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడారని, ఆయన పోరాట స్ఫూర్తిని పొంది బహుజనుల హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని అన్నారు.
వరంగల్ బార్ మాజీ అధ్యక్షులు వలస సుధీర్ మా ట్లాడుతూ నల్ల నర్సింహులుకు అనాటి పాలకులు మూడుసార్లు ఉరిశిక్ష విధించబడినప్పటికీ ఆయన ధైర్యం కోల్పోలేదని, న్యాయస్థానాల్లో సైతం ధైర్యంగా తన వాదనలు వినిపించారని
ఆయన ధైర్యసాహసాలను చూసి పోలీసు అధికారు లు సైతం ఆశ్చర్యపోయేవారని అంటూ ఆయన భార్య వజ్రమ్మ త్యాగం కూడా అనన్యమైనదని, నల్లా నర సింహులు భార్య వజ్రమ్మ కూడా పోరాట జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కొన్నారని
భర్త ఉద్యమంలో ఉన్న సమయంలో ఆమెను కూడా అరెస్టు చేసి జైలులో ఉంచారని, జైలులో ఉన్నప్పుడే ఆమె ఒక ఆడశిశువుకు జన్మనిచ్చినట్లు తెలియజే స్తూ పీడిత ప్రజల విముక్తి కోసం నల్లా నర్సింహులు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత పోరాట యోధుడని అలాంటి మహానీయుల నుండి బహుజన సమాజం స్ఫూర్తి పొంది అసమానతలను ప్రశ్నించే పై తన్యాన్ని సాధించి ప్రజాస్వామ్య విలువలను కాపాడు కోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ లు తమ హక్కులకోసం ఏకమై ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మరుగునపడిన నల్ల నర్సిం హులు చరిత్రను భావితరాలకు అందించాలని తన వయసును లెక్కచేయకుండా అవిరామంగా కృషి చేస్తున్న సామాజిక వేత్త పెద్దలు దాసరి జనార్దన్ ను వరంగల్ బార్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ శాలువతో సత్కరించారు.

ఈ సమావేశంలో ఇరు బార్ అసోసియేషన్ల కార్యదర్శులు ఆర్ నాగేంద్ర చారి, ఊరుగొండ నరేందర్, ఉపాధ్యక్షురాలు వి లలితకుమారి, రఘుపతి, సంయుక్త కార్యదర్శి ఆడెపు సునిల్, సీనియర్ న్యాయవాదులు దాసరి ప్రేమ్ సాగర్, సాయిని నరేందర్, చిల్లా రాజేంద్ర ప్రసాద్, వి లాసాగరం సురేందర్ గౌడ్, నీలా శ్రీధర్, సిద్ధు నాయక్, నర్సింగరావు, జన్ను పద్మ, నర్సింగ్, గంజి రమేష్, రాచకట్ల కృష్ణ, కుసుమ జగదీష్, పాము శరత్, నల్ల మహాత్మ, గురిమిల్ల రాజు, కర్రు పావని, ఓరుగంటి కోటేశ్వర్ తదితర న్యాయవా దులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పట్టభద్రుల హక్కుల సాధనే లక్ష్యం.. ఎమ్మెల్సీగా గెలిపించండి!

- **నల్లగొండ–వరంగల్–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి**
- **హోదా కోసం కాదు.. హక్కుల సాధన కోసమే మా పోరాటం: టీఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ**

కొత్తగూడెం, నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):



నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభ ద్రుల గొంతుకగా నిలిచి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేందుకు డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రె డ్డిని టీఆర్ఎస్ (డెమోక్రటిక్) పార్టీ పట్టభద్రుల ఎమ్మె ల్సీ అభ్యర్థిగా నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ వెల్లడించారు.
గతంలో రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా డాక్టర్ శం కర్‌రెడ్డి విశేష సేవలందించారని, కరోనా విపత్కర సమయంలో వేలాది మందికి అండగా నిలిచారని గుర్తుచేశారు. రాజకీయ, సామాజిక రంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయనకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఘన విజయం అందించాలని నరాల సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్య, ఆర్థిక భరోసా అంశాలను ఎన్నికల ఎజెండాగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. పట్టభ ద్రుల హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడటంతో పాటు ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేసి, గ్రాడ్యుయేట్ల ప్రతినిధులతో కమిటీలు నిర్మిస్తామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.
హోదా కోసం కాదు.. హక్కుల సాధన కోసం!

సామాజిక తెలంగాణ, సామాజిక న్యాయమే తమ పార్టీ నినాదమని నరాల సత్యనారాయణ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ పదవిని హోదాగా కాకుండా పట్ట భద్రుల హక్కుల సాధనకు వేదికగా మలుచుకుంటా మని పేర్కొన్నారు. డాక్టర్ శంకర్‌రెడ్డి అభ్యర్థిత్వానికి ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ, విద్యార్థి, న్యాయవాద, ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్సీ ఇన్‌చార్జి కాంపెల్లి ప్రభుకుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి సాధు శంకర్, భద్రాచలం ఎమ్మెల్సీ ఎన్ని కల ఇన్‌చార్జి సింగతి నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వందేళ్ల విద్యా ప్రస్థానానికి వేడుకల వేళ..

మొదటిపేజీ తరువాయి



ఆహ్వానిస్తున్నారు. చిన్ననాటి స్నేహాలు, గురువుల బోధనలు, తరగతి గది జ్ఞాపకాలు, ఆటపాటలు, మధురానుభూతులను మరోసారి నెమరువేసుకుం టూ పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకు నేందుకు ఈ వేడుకలు చక్కని అవకాశంగా నిలవ నున్నాయి.కావున వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు తమ తమ వాట్సాప్ గ్రూపుల్లో ఈ సమా చారాన్ని పంచుకోవాలని, ఇతర మిత్రులను కూడా గ్రూపుల్లో చేర్చి శతాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.
సంప్రదించవలసిన నంబర్: 9492768959
పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చల్లగాని కృపా బాలానందంను సంప్రదించి వివరాలు తెలుసుకోవ చ్చని తెలిపారు.
మనల్ని తీర్చిదిద్దిన పాఠశాల శతాబ్ది వేడుకల్లో ప్రతి పూర్వ విద్యార్థి భాగస్వామి కావాలని, గురువులను గౌ రవిస్తూ, బాల్యపు మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ ఈ చారిత్రాత్మక వేడుకను చిరస్మరణీయంగా మార్చా లని పిలుపునిచ్చారు.

కరుణ, క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నత శిఖరాలు!

- **విద్యార్థులకు విలువైన జీవిత పాఠాలు బోధించిన ఏపీ మాజీ ప్రధాన న్యాయమూర్తి చంద్రకుమార్**
- **మార్కులే కాదు.. మానవత్వం, మంచి వ్యక్తిత్వమే నిజమైన విద్యకు నిదర్శనం**



ఖమ్మం ప్రతినిధి , నవంబర్ 5 (భద్రాద్రిన్యూస్):

కరుణ, క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతోనే జీవితంలో ఉన్నత విజయాలను సాధించగలమని ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన న్యాయమూర్తి (రిటైర్డ్ చీఫ్ జస్టిస్) శ్రీ చంద్రకుమార్ విద్యార్థులకు ఉద్బోధించారు. ఖమ్మంలోని సర్వజ్ఞ జూనియర్ కళాశాల (IIT JEE, NEET అకాడమీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విలువైన జీవిత పాఠాలను వివరించారు.

ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిపట్ల ప్రేమ, గౌరవం, దయ, కరుణతో మెలగాలని సూచించారు. జీవితంలో ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని, అపజయాలకు భయపడకుండా పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు చదువుతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, మనసుకు తగిన విశ్రాంతి కల్పించడం ద్వారా ఏకాగ్రత, ఆలోచనా శక్తి పెరుగుతాయని వివరించారు. విద్యార్థి దశలో సమయం ఎంతో విలువైనదని, ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమయపాలన పాటించాలని సూచించారు. మంచి పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం, ఆలోచనా విధానం, వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

కేవలం అధిక మార్కులు సాధించడమే విద్య లక్ష్యం కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగడమే నిజమైన విద్యకు నిదర్శనమని అన్నారు. వైఫల్యాలను విజయానికి సోపానాలుగా భావించాలని, ప్రతి అపజయం ఒక కొత్త పాఠాన్ని నేర్పుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ, తమ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరి పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండాలని హితవు పలికారు.

విద్య అనేది కేవలం ఉద్యోగం లేదా వృత్తిని సంపాదించడానికి మాత్రమే కాకుండా, నైతిక విలువలు, మంచి ఆలోచనలు, మానవత్వం కలిగిన ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.

చంద్రకుమార్ అందించిన అమూల్యమైన సందేశాలు విద్యార్థుల్లో నూతన స్ఫూర్తిని నింపి, ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్రకుమార్, డీన్ జనార్దన్, ప్రిన్సిపాల్ శెట్టి లక్ష్మణ్‌రావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

మొదటిపేజీ తరువాయి





ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

తెలిపారు. జిల్లా యువతకు శిక్షణ అందించేందుకు కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓతో చర్చించి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభ్యర్థులకు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విశ్వ అకాడమీ ద్వారా కల్పిస్తున్న శిక్షణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోటీ రోజురోజుకూ పెరుగుతున్నందున వచ్చే అవకాశంలో ప్రయత్నిద్దామనే ఆలోచనకు తావివ్వకుండా, ఈసారి పరీక్షల్లోనే విజయం సాధించాలనే పట్టుదలతో చదవాలని మంత్రి సూచించారు. కుటుంబ సమస్యలు, ఇతర ఇబ్బందులను ఈ రెండు, మూడు నెలలు పక్కనపెట్టి శిక్షణ, పరీక్షల సన్నద్ధతపైనే దృష్టి సారించాలని తెలిపారు. వసతి సౌకర్యాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రయాణ సమయం ఆదా అవుతుందని, ఆ సమయాన్ని చదువుకు కేటాయించాలని సూచించారు. కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల సాధనకు శారీరక దారుఢ్యం, మానసిక సామర్థ్యం రెండూ అవసరమని, శిక్షకులు అందిస్తున్న శిక్షణను శ్రద్ధగా అనుసరించాలని పేర్కొన్నారు. శిక్షణలో ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అభ్యర్థులకు తెలిపారు.

పరీక్షల్లో ప్రశ్నలను క్షుణ్ణంగా చదివి, ఇచ్చిన సమాధానాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించాలని మంత్రి సూచించారు. బహుళైచ్ఛిక ప్రశ్నల్లో సమాధానాలు ఒకేలా అనిపించే అవకాశం ఉన్నందున అయోమయానికి గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. తొలిసారి పరీక్ష రాసే అభ్యర్థులు మరింత జాగ్రత్తగా పరీక్షలు రాయాలని సూచించారు. గతంలో పరీక్షలు రాసిన అభ్యర్థులు తాము చేసిన పొరపాట్లను గుర్తించి, అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని తెలిపారు.

అభ్యర్థులు బృంద చర్చలు నిర్వహించుకొని, ఒకరికొకరు తెలిసిన విషయాలను పంచుకోవాలని మంత్రి సూచించారు. పరస్పర చర్చల ద్వారా అవగాహన పెరుగుతుందని, చదివిన అంశాలు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ దినపత్రిక చదవాలని అభ్యర్థులకు సూచిస్తూ, సమకాలీన అంశాలపైనా అవగాహన కల్పించాలని శిక్షకులకు తెలిపారు. తమకు అన్నీ తెలుసనే భావనకు తావివ్వకుండా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగం సాధించిన తర్వాత ఉన్నత పోస్టుల కోసం కూడా ప్రయత్నించాలని సూచించారు. సమస్యలు శాశ్వతం కావని, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను, కుటుంబాల ఆశలను నెరవేర్చాలని కోరారు. అభ్యర్థులందరూ పోలీసు యూనిఫాం ధరించి, తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువత నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు. ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం పెంచుకొని, సొంతంగా ఉపాధి పొందే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. శిక్షణను శ్రద్ధగా పూర్తి చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, జేడీఎం కొండలరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







జీవనవ్యయాలకు అనుగుణంగా దినసరి వేతనాల సవరణపై పరిశీలన.

- **జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**

భద్రాద్రి న్యూస్ ములుగు

దినసరి వేతన ఉద్యోగుల సంక్షేమం, ప్రస్తుత జీవనవ్యయాలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలను నిర్ణయించే అంశంపై జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న దినసరి వేతన ఉద్యోగుల వేతనాల సవరణ, పెంపుదలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా షెడ్యూల్ ఆఫ్ రేట్స్ 2026-27లో పేర్కొన్న రేట్ల ప్రాతిపదికన దినసరి వేతనాలను సవరించడం, పెంపుదల చేయడంపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఉద్యోగుల సంక్షేమం, పెరుగుతున్న జీవనవ్యయాలను పరిగణనలోకి తీసుకొని వేతన సవరణ ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో సహాయ కార్మిక అధికారి వి. వినోద, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, డీసీవో రామ్మోహన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రవీందర్, వివిధ ఇంజనీరింగ్ శాఖల డీఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





రిటైర్డ్ ఉపాధ్యాయులు చింతా రామ్మోహనరావు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ లో చేరిక.

భద్రాద్రి న్యూస్ భద్రాచలం

గురువారం భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో రిటైడ్ ఉపాధ్యాయులు చింత రామ్మోహనరావు ఇటీవల పదవీ విరమణ అనంతరం పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, తదితరుల సమస్యలు పరిష్కారానికి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్లో చేరటం నాకెంతో ఆనందదాయకంగా ఉన్నదని పేర్కొంటూ మీ అందరితో కలిసి రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో కలిసి పని చేస్తానని పేర్కొన్నారు.

అనంతరం శ్రీ చింత రామ్మోహన రావు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యత్వాన్ని ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు.అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ డి కృష్ణమూర్తి. గౌరవాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. సీనియర్ ఉపాధ్యక్షులు ముగడ హరినాథ్. మురళీకృష్ణ. టి జి విజయభాస్కర్ శివప్రసాద్. శ్యామ్ సుందర్ రావు. జగ్గా పుల్లయ్య. చుక్క రాంబాబు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. సాధం కాశయ్య. సుందర బాబు. జి విజయభాస్కర్, బూదా టి కనకమ్మ . తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు. అనంతరం అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రియ శిష్యుడైన చింత రామ్మోహనరావు అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావుగారిని శాలువాతో సత్కరించి. స్వీట్లు పంపిణీ చేశారు



